# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

బుధవారం 11 అక్టోబర్ 2023 | ADILABAD | పేజీలు : 12
WEDNESDAY, OCTOBER 11, 2023 | | PAGES








మంచిర్యాల కలెక్టరేట్



మందమర్రిలో సెంట్రల్ లైటింగ్

దీపక్ నగర్‌లోని ఓపెన్ జిమ్

బెల్లంపల్లిలోని 100 పడకల దవాఖాన

మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు

చెన్నూర్‌లోని కేసీఆర్ పార్క్

● ప్రజాహితం.. ప్రగతి పథం..

# సప్త సంతోషం

## మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాలు ఏర్పడి ఏడేళ్లు

- వికేంద్రీకరణతో చేరువైన సుపరిపాలన
- తగ్గిన దూరభారం.. వ్యయ ప్రయాసలకు తెర..
- ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు పరిష్కరిస్తున్న అధికారులు
- పెరిగిన పర్యవేక్షణ.. సమస్యలకు సత్వర పరిష్కారం..
- విద్య, వైద్యం, సంక్షేమ రంగాల్లో వినూత్న ప్రగతి
- సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న జిల్లావాసులు

.. మధ్యపేజీలో

**కొత్త జిల్లాల ఆవిర్భావంతో** నవశకం మొదలైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం కావడం, సువిశాలంగా ఉండడం, అడవిబిడ్డలు అధికంగా ఉండడం వల్ల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేది. ప్రజాహితమే ధ్యేయంగా.. ప్రగతి పథమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ సుపరిపాలన అందించడానికి నాలుగు జిల్లాలుగా విభజించారు. వికేంద్రీకరణతో జిల్లాలు చిన్నగా మారాయి. కలెక్టర్, ఎస్పీ, జిల్లాస్థాయి అధికారులు ప్రజల చెంతకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సులువుగా అందుతున్నాయి. సుదీర్ఘంగా ప్రగతికి నోచుకోని పల్లెలు కూడా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయి. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఎన్నో జాతీయ అవార్డులు అందుకుంటూ దేశంలోనే నంబర్ వన్ పల్లెలుగా నిలుస్తున్నాయి. ఇంకా.. దూరభారం, వ్యయప్రయాసలు తగ్గడం వంటివి ప్రగతికి శుభసూచకంగా చెప్పొచ్చు. గడిచిన కొన్నేళ్లలో కనీవినీ ఎరుగనిరీతిలో అభివృద్ధి పనులు జరిగాయి. ఈ నేపథ్యంలో కొత్త జిల్లాల ఏడేళ్ల ప్రస్థానంపై 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం..

*- మంచిర్యాల ప్రతినిధి/నిర్మల్, అక్టోబర్ 10(నమస్తే తెలంగాణ)*


సీసీఐ సాధన కమిటీ సభ్యులను అరెస్టు చేస్తున్న పోలీసులు

# అమిత్ షాకు నిరసన సెగ

**ఆదిలాబాద్ జిల్లాలో** కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు నిరసన సెగ తగిలింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జనగర్జన సభకు మంగళవారం కాన్వాయ్‌లో వస్తుండగా బాబు జగ్జీవన్ రాం చౌక్ వద్ద ఆదిలాబాద్ సీసీఐ సాధన కమిటీ సభ్యులు నల్ల రిబ్బన్లు, బెలూన్లు పట్టుకొని నిరసన చేశారు. అమిత్ షా డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కాగా.. పోలీసులకు, సభ్యులకు మధ్య తోపులాట జరిగింది. అనంతరం వారిని పోలీసులు అరెస్టు చేశారు. సీసీఐని పునరుద్ధరించకపోతే తగిన గుణపాఠం చెబుతామని సభ్యులు హెచ్చరించారు. కార్యక్రమంలో సీసీఐ సాధన కమిటీ సభ్యులు విజ్జగిరి నారాయణ, బండి దత్తాత్రి, బుట్టి శివకుమార్, అరుణ్‌కుమార్, సాయి పాల్గొన్నారు.

*- ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 10*

# ఎన్నికల నియమావళి పాటించాలి..

- రూ.50 వేలకు మించితే ఆధారాలు తప్పనిసరి
- అనుమతులు లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించవద్దు..
- మీడియా సెల్‌ను ఏర్పాటు చేశాం..
- రాజకీయ పార్టీలపై నిరంతర నిఘా ఉంటుంది..
- నిర్మల్ కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎస్పీ ప్రవీణ్‌కుమార్

..8లో


నిర్మల్ టౌన్ : మాట్లాడుతున్న నిర్మల్ కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎస్పీ ప్రవీణ్‌కుమార్